మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
07 సెప్టెంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# వేడుకగా వురిమళ్ళ ఫౌండేషన్ పురసస్కారాల పండుగ.





- ప్రముఖ కవి రచయిత చిమ్మపూడి శ్రీరామ మూర్తికి భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక పురస్కార ప్రదానం.
- కథల కవితల సంకలనం ఆవిష్కరణ.

**ఖమ్మం సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** వురిమళ్ళ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సందర్భంగా ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన పురస్కారాల పండుగ వైభవంగా వేడుకగా జరిగింది. తొలుత భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం, వురిమళ్ళ శ్రీరాములు, పద్మజ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షతన కథలు, కవితల పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరావుమూర్తికి వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు అందచేశారు. అనంతరం కథల పుస్తకాన్ని నామా పురుషోత్తం పరిచయం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, ప్రముఖ కవి, విమర్శకులు ప్రసేన్ మాట్లాడుతూ నిర్విఘ్నంగా సాహిత్య సేవ చేయడం ప్రశంసనీయ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కథలు కవితలు పోటీలు నిర్వహించి నగదు బహుమతి ఇవ్వడమే కాకుండా వారి రచనలను పుస్తకంగా తీసుకరావడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా బాల సాహిత్యాన్ని ప్రోత్సాహిస్తూ విద్యార్థుల రచనలు పుస్తకంగా తీసుకువచ్చి వారిచేత ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు. కాళోజి అవార్డు గ్రహీత సీతారాం, ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణీ, బాలసాహితి వేత్త మధుసూదన్ రాజు, ఎస్‌వి యూనివర్సిటీకి చెందిన బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ సామాజిక వేత్త పారుపల్లి ఝాన్సీ, సామాజిక చైతన్య వేదిక సుమతి తదితరులు సభనుద్దేశించి మాట్లాడుతూ వురిమళ్ల ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం కథల, కవితల విజేతలకు నగదు పురస్కారాలు అందచేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం రాచవుళ్ల ఉపేందర్ ఖమ్మం సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలోనూ వీడని అనుబంధం.

- ఒకరికొకరు చేదోడువాదోడుగా కష్టసుఖాల్లో నేనున్నానంటూ ధైర్యం.



**చర్ల సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** వృద్ధాప్యం జీవితంలో విశ్రాంతి తీసుకునే దశ అయినా.. ఒకరికొకరు అండగా నిలుస్తూ ఆప్యాయతతో జీవిస్తే అదే వయసులోనూ జీవితం అందంగా ఉంటుందని చర్ల మండలం తేగడ గ్రామానికి చెందిన రజక వృద్ధ దంపతులు నిరూపిస్తున్నారు. వయసు మీద పడినా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆత్మీయతను మాత్రం వారు కోల్పోలేదు. భార్యకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా భర్త దగ్గరుండి సేవలు చేస్తూ ధైర్యం చెబుతుంటారు. అదే విధంగా భర్తకు అవసరమైనప్పుడు భార్య ప్రేమగా తోడుగా నిలుస్తూ చూసుకుంటోంది. కష్టకాలంలో "నేనున్నాను.. నీకు ఏమీ కాదు" అంటూ ఒకరికొకరు ధైర్యం చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు.
వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వాటిని కలిసి ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. సంతోషం వచ్చినా, కష్టం వచ్చినా ఇద్దరూ కలిసే ఉండటం వారి జీవితంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ దంపతుల అన్యోన్యత, పరస్పర గౌరవం, సేవాభావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది. వృద్ధాప్యంలో తోడుండే జీవిత భాగస్వామే నిజమైన బలం అన్న మాటకు ఈ జంట జీవితం నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. భార్యాభర్తల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం ఉంటే వయసు ఎంత పెరిగినా జీవితం ఆనందంగా సాగుతుందని ఈ దంపతులు చాటిచెబుతున్నారు.

# సెప్టెంబర్ 10న టివిఆర్ చంద్రం 20వ వర్ధంతి సభ

- ఎగరేసిన ఎర్రని జెండా పుస్తకావిష్కరణ.
- కూనవరం నుంచి అఖిల భారత స్థాయికి ఎదిగిన నాయకుడు.
- ఖమ్మం జడ్పీ వైస్ చైర్మన్ గా సేవలు.

**భద్రాచలం సెప్టెంబర్ 06 మన మీ వార్త:** భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం తొలి అధ్యక్షుడు అమరజీవి కామ్రేడ్ టి.వి.ఆర్.చంద్రం 20వ వర్ధంతి సభను భద్రాచలంలో సెప్టెంబర్ 10వ తేదీన నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. చర్ల రోడ్డులోని కేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వర్ రావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ మరో సభ్యుడు, సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావు, సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఐ నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు తదితరులు హాజరవుతారని తెలిపారు.

భద్రాచలం డివిజన్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణ చరిత్రపై టీవీఆర్ చంద్రం రాసిన డాక్యుమెంట్లు, టి వి ఆర్ చంద్రంతో అనుబంధం కలిగి ఉన్న పలువురు నాయకులు రాసిన వ్యాసాలతో కూడిన 'ఎగరేసిన ఎర్రని జెండా' పుస్తకాన్ని ఈ సభలో ఆవిష్కరించనున్నారు. 1931లో కూనవరంలో జన్మించిన టి.వి.ఆర్ చంద్రం



తొలినాళ్లలోనే కమ్యూనిస్టు భావజాలానికి ప్రభావితులయ్యారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో కూనవరం గ్రామం ఎదురొడ్డున ఉన్న రుద్రంకోట తదితర ప్రాంతాలకు దళాలు వచ్చిన సమయంలో తగిన సహాయ సహకారాలు అందించారు. భద్రాచలం డివిజన్‌లో కమ్యూనిస్టు పార్టీ తొలి శాఖ కూనవరంలో ఏర్పడింది. ఆ శాఖకు కార్యదర్శిగా టీవీఆర్ చంద్రం పనిచేశారు. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా, పార్టీ చీలిక అనంతరం మార్క్సిస్టు పార్టీకి డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘకాలం సేవలందించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు, పేద వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. 60 నుంచి 70 వేల ఎకరాల భూములకు తాత్కాలిక పట్టాలు అప్పట్లో ఇప్పించేందుకు కృషి చేశారు.
1965-66 లో 16 నెలలు డిటెన్యూ గా జైలు జీవితం గడిపారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలంతా అరెస్టు అయిన సందర్భంలో తాను అజ్ఞాతవాసంలో ఉంటూనే సిపిఎం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నెరవేర్చారు. ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా 1970 నుంచి ఆరేళ్ల పాటు ప్రజలకు సేవలందించారు. వ్యవసాయ కార్మిక సంఘంలో కీలక పాత్ర పోషించిన చంద్రం.. విజయవాడ రాష్ట్ర కేంద్రం నుంచి సంఘానికి అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. 1981లో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘానికి తొలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనారోగ్య కారణాలవల్ల పార్టీ నుంచి విరమణ పొంది తిరిగి భద్రాచలం వచ్చారు. జీవితాంతం సిపిఎం అభిమానిగానే కొనసాగారు. అత్యంత సాధారణ, నిరాడంబరం జీవితం గడిపిన టీవీఆర్ చంద్రం తన ఉద్యమ జీవితంలో, అనంతర కాలంలో ఒక్క అవినీతి మరక కూడా అంటనీయలేదు. అనారోగ్యంతో 2006 సెప్టెంబర్ 7వ తేదీన చంద్రం గారు కన్నుమూశారు. ఇప్పటికీ రెండు దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో 20వ వర్ధంతి సభను సెప్టెంబర్ 10వ తేదీన భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నారు. టీవీఆర్ చంద్రం అభిమానులు, ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై సభను జయప్రదం చేయవలసింది గా టివిఆర్ చంద్రం కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# కొత్త లింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ హెచ్ఎం దివ్వెల రాజ్యలక్ష్మి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.



**కామేపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం కొత్త లింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దివ్వెల రాజ్యలక్ష్మి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును వారు అందజేసి అభినందించారు. హెచ్ఎం రాజ్యలక్ష్మి కి బెస్ట్ అవార్డు అందజేయడం పట్ల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధు లు, రాజకీయ పక్షాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో విధ్వంసం
## ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల



**కోరుట్ల రూరల్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ లాపూర్ గ్రామంలో పల్లెల విద్యాభివృద్ధి, పడకేసిన పారిశుధ్యానికి నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ వైఫల్యాలను, పల్లెల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో దాదాపు 6.5 లక్షల గ్రామాలు ఉంటే, ఉత్తమ గ్రామాల విభాగంలో కేంద్రం ప్రకటించిన 40 అవార్డుల్లో ఏకంగా 13 అవార్డులు (33 శాతం) సాధించి తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ నాయకత్వంలో 'పల్లె ప్రగతి' ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసి పరిశుభ్రతకు పెద్దపీట వేశారని కొనియాడారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా నిధులు రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి, పారిశుధ్యం లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాటిన 250 కోట్ల మొక్కలను సంరక్షించాల్సింది పోయి, అభివృద్ధి పనుల పేరిట చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. 420 హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్తాన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలన్నారు. ?తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పల్లెల అభివృద్ధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన డిమాండ్ చేశారు.

# ముువ్వా విజయబాబు జన్మదినోత్సవం సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు.

**సత్తుపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త టౌన్ రిపోర్టర్:** టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్ రామాలయంలో అభిమానులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా విజయబాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
సత్తుపల్లి పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ, మువ్వా విజయబాబు అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు సాగే వ్యక్తి అని అన్నారు. ప్రజలతో, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయంగా మెలుగుతూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా విజయబాబు అభిమానులతో పాటు కొత్తూరు కోటేశ్వరరావు, నాని తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కేబుల్ బ్రిడ్జికి పద్మశ్రీ వనజీవి రామయ్య వారధిగా నామకరణం చేయాలి.

- ముగ్గురు మంత్రుల పెత్తనం తప్ప జిల్లాకు ఒరిగిందేమీ లేదు: జనసేన పార్టీ ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. గడల శ్రీనివాసరావు.



**కూసుమంచి ఖమ్మం సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నగరంలో మున్నేరు నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన కేబుల్ బ్రిడ్జికి ప్రకృతి ప్రేమికుడు, పర్యావరణ పరిరక్షకుడు, దేశ అత్యున్నత పురస్కార గ్రహీత పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య వారధిగా అధికారిక నామకరణం చేయాలని జనసేన పార్టీ ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని శ్రీ విజయరామ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రామయ్య పేరు పెట్టడమే జిల్లాకు ఆత్మగౌరవం సైకిల్ పై తిరుగుతూ కోట్లాది విత్తనాలు చల్లి, మొక్కలు నాటి భావితరాలకు ప్రాణవాయువును అందించిన నిస్వార్థ మహనీయుడు రామయ్య తాత అని కొనియాడారు. మన నేల ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన సేవలను గౌరవిస్తూ, మున్నేరుపై నిర్మిస్తున్న ఐకానిక్ కేబుల్ వంతెనకు ఆయన పేరు పెట్టడమే జిల్లా ప్రజల ఆత్మగౌరవానికి అసలైన నిదర్శనమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కాకుండా పద్మశ్రీ వనజీవి రామయ్య వారధిగా తక్షణమే కేబినెట్ తీర్మానం చేసి అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నా జిల్లా అభివృద్ధి అధోగతి ఒకే జిల్లా నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కీలక శాఖల మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదనివిమర్శించారు. ఆధిపత్యపోరు, అభివృద్ధికి గండి, ముగ్గురు మంత్రులు వారి ప్రాబల్యాన్ని చాటుకోవడానికి, అంతర్గత ఆధిపత్య పోరాటాలకే సమయాన్ని కేటాయిస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదు. పర్యటనలు, పత్రికా ప్రకటనలకే ప్రాధాన్యం ఇస్తూ క్షేత్రస్థాయి సమస్యలనుగాలికొదిలేశారు. నత్తనడకన ప్రాజెక్టులు,పెండింగ్ పనులు రూ. కోట్ల ప్రజాధనంతో చేపట్టిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయడంలో జిల్లా యంత్రాంగం, మంత్రులు విఫలమయ్యారు. పాలేరు నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతుల లేమితో నిత్యం ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్నేరు ముంపు బాధితుల పట్ల నిర్లక్ష్యం గత వరదల సమయంలో మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయినా ఇప్పటివరకు శాశ్వత రక్షణ గోడ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేదు. బాధితులకు పూర్తిస్థాయి పరిహారం అందించడంలోనూ పాలకులు ఘోరంగా అలసత్వం వహించారు. నిరుద్యోగం, రైతాంగ సమస్యలపై నిర్లక్ష్యం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, పరిశ్రమల ఏర్పాటులో మంత్రులు చేతులెత్తేశారు. రైతులకు పంట పెట్టుబడి, గిట్టుబాటు ధర, సాగునీటి నిర్వహణపై సరైన ప్రణాళిక లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని మండిపడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించండి రానున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని డా. గడల శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యావంతులు, యువత, పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడటానికి సిద్ధంగా ఉన్నానని, పట్టభద్రులంతా తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును జనసేన పార్టీకి వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన జనసేన పార్టీ అభ్యర్థులు బాలరాజు, కొమ్ము లక్ష్మి, హనుమంతు మౌనికలను డా. గడల శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మిర్యాల రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండి నరేష్, పాలేరు నియోజకవర్గ పీఓసీ మెంబర్ యాసంనేని అజయ్ కృష్ణ, పాలేరు నియోజకవర్గ నాయకులు గంజి ఉదయ్ కుమార్, కొమ్ము అచ్యుత్, తుపాకుల బద్రి, మామిడి ఉదయ్ కుమార్, రాజేంద్రప్రసాద్, సుదర్శన్, నాగరాజు, త్రినాథ్, భార్గవ్, సాయి ఉపేందర్, శ్రావణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పాలేరు నియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# నూతన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్.

- వెంకటాచారిని మర్యాదపూర్వకంగా కలిసిన.
- ఐఎన్‌టీయూసీ నాయకులు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి సత్తుపల్లి ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటాచారిని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ నూతన జనరల్ మేనేజర్ వెంకటాచారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియా అభివృద్ధి, ఉత్పత్తి--ఉత్పాదకతతో పాటు కార్మికుల సంక్షేమం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నాయకులు జనరల్ మేనేజర్‌తో చర్చించారు. కార్మికుల సంక్షేమం, ఏరియా అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, పిట్ సెక్రటరీలు షణ్ముఖచారి, నగేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కబరస్థాన్ సమస్యకు ఎప్పటికి పరిష్కారం..?





- మృతదేహం తరలింపునూ అడ్డుకున్న అటవీ శాఖ అధికారులు.
- స్థానికుల ఆవేదన ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్.

**సత్తుపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఉన్న ముస్లిం సోదరుల కబరస్థాన్ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా కొనసాగుతున్న కబరస్థాన్ వివాదానికి ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనిచేస్తున్న ఎస్‌కే జానీ కుటుంబానికి చెందిన అబ్జాల్ బీ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని శనివారం మధ్యాహ్నం ఆదివారం మధ్యాహ్నం, జండాల చెట్టు సమీపంలోని కబరస్థాన్‌కు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా, అటవీ అధికారులు అడ్డుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది నేటి సమస్య కాదని, ఎన్నో సంవత్సరాలుగా కబరస్థాన్‌కు వెళ్లేందుకు అనుమతి విషయంలో అటవీ శాఖ అధికారులు, ముస్లిం సోదరుల మధ్య వివాదం కొనసాగుతోందని స్థానికులు తెలిపారు. కబరస్థాన్‌లోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడంతో పాటు, సమస్యపై ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబరస్థాన్ సమస్యపై గతంలో కూడా అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. గతంలో 'కబరస్థాన్‌కు దారి కల్పించండి' అంటూ ఈ సమస్యపై వార్తలు వెలువడినా పరిస్థితిలో మార్పు రాలేదని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం మృతదేహం అంత్యక్రియలకు సంబంధించిన పరిస్థితి ఏర్పడటంతో సమస్య తీవ్రత మరోసారి బయటపడిందని చెబుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు కలిసి కబరస్థాన్ స్థలం, దారికి సంబంధించిన సమస్యను పరిశీలించి ముస్లిం సోదరులకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మృతుల అంత్యక్రియల సమయంలో ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బండారు దత్తాత్రేయకు ఘన సన్మానం.

- బంజారా యువతకు బీజేపీలో రాజకీయ అవకాశాలు కల్పించాలి.
- మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, టీఏసీ మెంబర్ డాక్టర్ భట్టు నాగేశ్వరరావు.





**కామేపల్లి ఆగస్టు 06 మీ వార్త ప్రతినిధి:** హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ ను మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ ఆధ్వర్యంలో టీఏసీ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు నేతృత్వంలోని బృందం ఆయన నివాసంలో ఆదివారం ఘనంగా సన్మానించింది. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా గౌరవించారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో బీజేపీ కోసం చురుగ్గా, నిబద్ధతతో పనిచేస్తున్న బంజారా యువతకు పార్టీలో తగిన రాజకీయ అవకాశాలు కల్పించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బంజారా యువత ప్రతిభకు, ప్రజాసేవ పట్ల వారి అంకితభావానికి గుర్తింపు ఇస్తూ, అర్హత నిబద్ధత కలిగిన యువ నాయకత్వానికి సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు బండారు దత్తాత్రేయ కు విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న బంజారా యువతకు రాజకీయ అవకాశాలు లభిస్తే, వారి శక్తి ప్రజాసేవకు మరింత బలంగా ఉపయోగపడుతుంది అని ఆయన పేర్కొన్నారు బంజారా యువతను రాజకీయంగా ప్రోత్సహించి, పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో మరింత బాధ్యతలు అప్పగించాల్సిన అవసరాన్ని దత్తాత్రేయ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విజ్ఞప్తిపై బండారు దత్తాత్రేయ సానుకూలంగా స్పందిస్తూ, బంజారా సమాజానికి చెందిన అర్హత, ప్రతిభ, నిబద్ధత కలిగిన యువతకు పార్టీలో మరిన్ని అవకాశాలు లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన సానుకూల స్పందన పట్ల డాక్టర్ భట్టు నాగేశ్వరరావు, బృంద సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, రానున్న ఎన్నికలు, బంజారా యువత రాజకీయాల్లో పోషించాల్సిన పాత్ర తదితర అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, డాక్టర్ భట్టు నాగేశ్వరరావు, ఏఐబీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర మీడియా సెక్రెటరీ భీముడు నాయక్, కార్య నాయకుడు వినయ్ దాస్, రోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం నందించుదాం

# వారి విద్యకు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

- ప్రముఖ వ్యాపారి ఎడారి గణపతి.

**చర్ల సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** చదువులకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులకు విద్య నందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులను నింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారి ఎడారి గణపతి పిలుపునిచ్చారు. తన కుమార్తె దివంగత ఎడారి వెంకట కావ్య జ్ఞాపకార్థం గణపతి చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయంకు 75 కేజీల బియ్యం, విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కొమరం భీం నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో గణపతి మాట్లాడారు. గిరిజనుల వికాసం కొరకు వనవాసీ సంస్థ ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడం అబినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రవర్తనతో ఉన్నతులుగా మారి సంస్థ పేరుప్రతిష్టను మరింత ఇనుమడింపచేయాలని కోరారు. పేద విద్యార్థుల చదువులలో తనకు సైతం భాగస్వామ్యం కలగడం సంతోషంగా ఉందన్నారు. తన లాంటి దాతలు మరింత మంది ముందుకు వచ్చి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. వనవాసీ ప్రాంత మహిళా





సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ సంస్థ ద్వారా గిరిజనులకు విద్య, వైద్య సౌకర్యాలను అందచేస్తున్న విషయాలను గుర్తుచేసారు. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలను అందిస్తోందని వివరించారు. కొమరం భీం విద్యార్థుల ప్రతిభా పాటవాలకు మంత్ర ముగ్దులై అనేకమంది దాతలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. గణపతి వంటి అనేక మంది దాతలు విద్యార్థులకు వితరణ అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత శ్రద్దతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎడారి లక్ష్మణ్ రావు, వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, కొమరం భీం విద్యార్ధి నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటి సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్, సహ నిలయ ప్రముఖ్ ముఖేష్ పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే.

**కారేపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పెద్దనాన్న, గేట్ కారేపల్లి గ్రామస్తులైన దుగ్గినేని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన వెంకటేశ్వర్లు దశదినకర్మకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హాజరై, వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, గుడిపూడి తిరుమలరావు, సూరపు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దేగల ఉపేందర్, హనుమకొండ రమేష్, కడియాల సుధాకర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్, కుమార్సర్పంచులు, పూసం ఎల్లయ్య, మోతి వీరస్వామి, బాలు నాయక్, బానోత్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా గణనీయంగా తగ్గిన వరి సాగు విద్యుత్ కోతతో ఎండుతున్న పంటలు.

**- త్రీఫేస్ సరఫరాలో తరచుగా అంతరాయాలు**

**పదే పదే ట్రిప్పుతో కాలిపోతున్న విద్యుత్ మోటర్లు.**





**కారేపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** మండలంలో వర్షాభావ పరిస్థితులు ఖరీఫ్ సాగును అడ్డంకిగా మారాయి. సాధారణ స్థాయిలో వర్షాలు కురవకపోవడం తో పంటల సాగు ఆశించిన స్థాయిలో లేదు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.సకాలంలో వర్షాలు పడకపోవడం, నీటి వనరులు అడుగంటడం ఎల్నినో ప్రభావం వల్ల సింగరేణి మండలం లో చాలా ప్రాంతాలలో వరి సాగు గణనీయంగా తగ్గింది. వర్షపాత లోటు: సకాలంలో వర్షాలు కురవకపోవడంతీవ్రమైన వర్షపాత లోటు ఏర్పడింది .దీంతో చెరువులు బోర్లలో నీటి మట్టాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం. తో పాటు రోజు రోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో ప్రస్తుతం సాగుచేసిన మెట్ట పంటలైన పత్తి మిర్చి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సింగరేణి మండలంలో కేవలం 20% పైగా రైతులు వర్షపు నీరు తో నాట్లు వేశారు. ఇక అనేక ప్రాంతాల్లో వరి నారుమళ్లు ఎండిపోయాయి. వ్యవసాయ శాఖ అధికారులు అంచనా ప్రకారం ప్రతి సంవత్సరం 15 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేస్తుండగా నేడు పదుల సంఖ్యలోనే రైతులు వరి నాట్లు వేశారు.వానాకాలం సీజన్లో వరి సాగు గణనీయంగా పడిపోగా, పత్తి పంట మాత్రం కొంత ఊరటనిచ్చే స్థాయిలో ముందుకు సాగుతోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల సాగు అంచనాలు పూర్తిగా తలకిందులయ్యాయి. జూన్లో కురిసిన చినుకులతో రైతులు ఉత్సాహంగా పత్తి విత్తనాలు విత్తుకున్నారు. ఇటీవల కురిసిన చిరుజల్లులకు పత్తి చేలు ఏపుగా పెరుగుతున్నాయి. అయితే, జూలై ఆగస్టు నెలలు మొత్తం తీవ్ర లోటు వర్షపాతం నమోదు కావడంతో వరి నాట్లు ముందుకు సాగలేదు. భూగర్భజలాలు అడుగంటి బోరుబావుల్లో నీరు వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరాలో విద్యుత్ శాఖ విఫలమవుతున్నది అనే విమర్శలు వస్తున్నాయి. ఇకపోతే తరచుగా అప్రక్కటిత విద్యుత్ కోతలతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. త్రీఫేజ్ కరెంటు పదేపదే ట్రిప్ అవుతుండడంతో బోరుమోటర్లు కాలిపోతున్నాయి. ఒక్కో బోరుమోటర్ మరమ్మతుకు రైతులు రూ.5వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తున్నది. కరెంటు కోతల కారణంగా పంటలు ఎండిపోవడంతో రైతులు నష్టపోతుండడమే కాకుండా బోరుమోటర్లు కాలిపోయి మరింత ఇక్కట్ల పాలవుతున్నారు. సరిపడా విద్యుత్ సరఫరా రైతులు ప్రభుత్వంపై పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షా బావ పరిస్థితుల నుండి బయట పడేందుకు వీలుగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# శెట్టిబలిజ సంఘం జిల్లానూతన అధ్యక్షులుగా పితాని సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక.







**కొత్తగూడెం సెప్టెంబర్ 06 మీ వార్త ఆర్ సి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శెట్టిబలిజ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కొత్తగూడెం మండల పరిధిలో గల రామవరం నాగయ్య గడ్డ ప్రాంత నివాసి పితాని సత్యనారాయణ ని జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది, 30-8-2026 రోజున జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న శెట్టిబలిజలంతా రామవరం ఎస్సీబీ నగర్ ప్రాంతంలో ఉన్న శెట్టిబలిజ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో పితాని సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అర్హనీయం, సత్యనారాయణ అభ్యుదయ ఆదర్శ భావాలతో చిన్నప్పటినుండే సమాజసేవలో అంకిత భావంతో పనిచేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న సంఘానికి జిల్లా ఉపాధ్యక్షులుగా గత 30 సంవత్సరాల నుండి బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పోరాటాలలో భాగస్వామిగా పనిచేస్తూ లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం లియన్ నందు గత 15 సంవత్సరాల నుండి వివిధ హోదాలలో పని చేస్తూ, ప్రస్తుతం ఆ క్లబ్బు నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు జాయింట్ కోఆర్డినేటర్ (జి ఎం టీ) గా సేవలందిస్తూ ఈ జిల్లాలలోని ఎంతోమంది నిరుపేద, నిస్సహాయులకు ఆర్థికంగా సామాజికంగా సేవలను అందిస్తూ పకృతి విపత్తులు జరిగినప్పుడు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వాసితులకు సహాయ సహకారాల తో పాటు ఉన్నత విద్యనాభ్యసించే వారికి ఆర్థికంగా వికలాంగులకు వీల్ చైర్స్ చూపు మందగించిన వారికి కంటి ఆపరేషన్లు, రోడ్డు ప్రక్కన ఎండలో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న వారికి గొడుగులు, వివిధ రకాల జబ్బులకు వైద్యం క్యాంపులు పెడుతూ నిరంతరం ప్రజాసేవకే అంకితమైన పితాని సత్యనారాయణ లాంటి మానవత మూర్తికి సంఘం జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వటం 6-9-2026 మూడు గంటల సమయంలో ఆ సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న పితాని సత్యనారాయణ సాయ శక్తుల సంఘానికి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానంటూ ఎవరి వస్తువులకు లొంగకుండా అంతఃకరణ శుద్ధితో సంఘం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం స్వీకారం చేయడం జరిగినది, ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పితాని సత్యనారాయణ, తో పాటు జనరల్ సెక్రెటరీగా పెచ్చెట్టి సత్యనారాయణ, ట్రెజరీగా కుడిపుడి సత్యనారాయణ, చైర్మన్గా గుత్తుల సత్యనారాయణ, కన్వీనర్ గా రాయుడు నాగేశ్వరరావు, జాయింట్ కన్వీనర్ గా దొమ్మేటి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా కడలి లేడిబాబు న్యాయసలహాదారు గా బైరిశెట్టి చిరంజీవి ను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది, ఈరోజు జరిగిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి భద్రాచలం, చంద్రుగొండ కొత్తగూడెం, పాల్వంచ, పీవీ కాలనీ, ఇల్లందు, తదితర ప్రాంతాల నుండి నాయకులు పాల్గొనడం జరిగినది.

# శ్రీకృష్ణాష్టమి ఉట్టి పండుగలో డాక్టర్ భట్టు వెంకన్నకు అరుదైన గౌరవం.

**- 5,000 కీర్తనలు రచించిన డాక్టర్ భట్టు వెంకన్నకు వేలాది భక్తుల సమక్షంలో చిన్న జీయర్ స్వామీజీ ప్రశంసలు.**

**- మరో అన్నమయ్యగా భక్తి సంకీర్తనల ద్వారా సేవ" అంటూ అభినందనలు.**





**కామేపల్లి ఆగస్టు 06 మీ వార్త ప్రతినిధి:** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉట్టి పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ కరుణా కటాక్షం డాక్టర్ భట్టు వెంకన్నకు అపూర్వమైన ఆనందాన్ని, ఆత్మీయతను కలిగించింది. భక్తి, సేవ, సంకీర్తనల ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించిన చిన్న జీయర్ స్వామీజీ, 5,000కు పైగా కీర్తనలు రచించిన డాక్టర్ భట్టు వెంకన్నను వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రత్యేకంగా ప్రశంసించారు.భక్తి సంకీర్తనల ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్న ఆయన సేవలను అభినందిస్తూ, 'మరో అన్నమయ్య'గా కొనియాడినట్లు కార్యక్రమంలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఉట్టి పండుగలో విజయం సాధించిన భక్తులకు డాక్టర్ భట్టు వెంకన్న చేతుల మీదుగా స్వయంగా బహుమతులు అందించే అరుదైన అవకాశాన్ని చిన్న జీయర్ స్వామీజీ కల్పించారు.తన సేవలను గుర్తించి, వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రశంసించడంతో పాటు బహుమతులు అందించే అవకాశం కల్పించడం తన జీవితంలో మరచిపోలేని మహాభాగ్యమని డాక్టర్ భట్టు వెంకన్న తెలిపారు.

"స్వామీజీ దివ్య హృదయంలో నా సేవలకు లభించిన ఈ గుర్తింపు నాకు లభించిన అత్యున్నత గౌరవం. భక్తి, సేవ, సంకీర్తనల ద్వారా సమాజానికి అందిస్తున్న నా చిన్న ప్రయత్నాలను స్వామివారు గుర్తించడం నాకు చెప్పలేనంత ఆనందాన్ని, ఆత్మీయతను కలిగించిందని వెంకన్న అన్నారు. ఈ అపూర్వమైన అవకాశాన్ని ప్రసాదించిన స్వామీజీ చరణాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సాష్టాంగ ప్రణామాలు అర్పిస్తున్నాను.స్వామివారి ఆశీస్సులే నా సేవా ప్రయాణానికి బలం, నా సంకీర్తనలకు స్ఫూర్తి, నా జీవితానికి దివ్య మార్గదర్శకం" అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. విజయ శంకర స్వామీజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామీజీ కూడా పలువురు భక్తులకు శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ వారి మంగళాశాసనాలతో బహుమతులు అందజేశారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి, సేవాభావాలను చాటిచెప్పిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పెద్దలు, పండితులు, ఆధ్యాత్మికవేత్తలు, నిర్వాహకులు, వందలాది మంది విద్యార్థులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుని బాలలీలలను స్మరించుకుంటూ నిర్వహించిన ఉట్టి పండుగ భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.భక్తి కార్యక్రమాలతో పాటు సేవా భావాన్ని ప్రోత్సహించడం, యువతను సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి వైపు నడిపించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది."ఈ మహాభాగ్యం జీవితాంతం పవిత్ర జ్ఞాపకమే""స్వామీజీ వారి కరుణా ధారలో లభించిన ఈ మహాభాగ్యాన్ని నా జీవితాంతం ఒక పవిత్రమైన జ్ఞాపకంగా హృదయంలో పదిలపరచుకుంటాను" అని డాక్టర్ భట్టు వెంకన్న ఆదివారం తెలిపారు. చిన్న జీయర్ స్వామీజీ వారి ఆశీస్సులు, మంగళాశాస నాలు తన భవిష్యత్ సేవా కార్యక్రమాలకు మరింత ప్రేరణనిస్తాయని, భక్తి సంకీర్తనలు, సామాజిక సేవ ద్వారా ప్రజలకు మరింతగా సేవ చేయడమే తన సంకల్పమని ఆయన పేర్కొన్నారు. భక్తి మార్గంలో మరో అడుగు... సంకీర్తన సేవలో మరో అధ్యాయం. చిన్న జీయర్ స్వామీజీ వారి ఆశీస్సులతో డాక్టర్ భట్టు వెంకన్న సేవా ప్రయాణం మరింత ముందుకు సాగుతోంది.

## హామీలు అమలు చేయాలి.. లేదంటే ఉద్యమం ఉధృతం.

**- చర్ల సంతలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 'బాకీ కార్డుల' పంపిణీ.**



**చర్ల సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చర్ల వారపు సంతలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తవుతున్నా హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన విమర్శించారు.

చర్ల సంతలో ప్రజలకు 'బాకీ కార్డులు' అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మరోసారి కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, యడ్ల రామదాసు, యువజన నాయకుడు అంబోజి సతీష్, మెంతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ ముప్వ.విజయబాబు పుట్టినరోజు వేడుకలు.



**మందలపల్లి సెప్టెంబర్ 06 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** విజయబాబు పుట్టినరోజు సందర్భంగా మందలపల్లి ఎక్స్ రోడ్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశకమిటీ మెంబర్ సొంగ.యేసుమని , దమ్మపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల. రమేష్, దమ్మపేట మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, దమ్మపేట మండలం యూత్ అధ్యక్షులు కాకా.రమేష్, దమ్మపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తనగల తిరుపతిరావు, దమ్మపేట మండలం మైనార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల. శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చింతలపాటి. మురళి, మందలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అడపా. పోలరావు, దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని. వరప్రసాద్ రావు, అనుమోలు. సత్యబాబు, మడకం. రాజేష్, పొట్లూరి. ప్రవీణ్, సుగసాని. శ్రీధర్, దమ్మపేట మండల ఉపాధ్యక్షులు ముళ్ళపూడి. వెంకటేశ్వరరావు, వార్డ్ మెంబర్స్ వాసం నవ్య, మానికల సుబ్బారావు, మందలపల్లి గ్రామపంచాయతీ బిఎల్వో దూదిగం రాంబాబు, బలుసు గోపి, దమ్మపేట మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద అహ్మద్ రషీద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయడం జరిగింది.

## మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు ఘనంగా.



**దమ్మపేట సెప్టెంబర్ 6 మీ వార్త ఆర్సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండలంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మువ్వా విజయబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విజయబాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొద్దలగూడెంలో కాంగ్రెస్ సంబరాలు వెయ్యి రోజుల పాలనకు అభినందనలు. మువ్వా విజయబాబుకు ఘనంగా జన్మదిన వేడుకలు.



**దమ్మపేట సెప్టెంబర్ 06 మన మీ వార్త:** దమ్మపేట మండలం మొద్దలగూడెం గ్రామంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రభుత్వ పాలనపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామం నుంచి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలతో కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రావు, గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, బాలానందం, ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పర్వత నేని వరప్రసాద్, నాయకులు, గ్రామస్థులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ గా రాయల రమణయ్య.



**కామేపల్లి ఆగస్టు 06 మీ వార్త ప్రతినిధి:** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన రాయల రమణయ్య నియమితులయ్యారు.జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఆదేశాలతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించిన ముఖ్య సమావేశంలో రాయల రమణయ్య ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించారు.
ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి,జాతీయ ఉపాధ్యక్షులు వేముల దర్శత్, జాతీయ జనరల్ సెక్రటరీ వరికుప్పల శ్రీనివాస్, జాతీయ ఆర్గనైజర్ సెక్రెటరీ మక్కల శ్రీనివాస్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీలో పదవులకు పలువురిని నియమించా రు.వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ నుండి సుమారు 150 హాజరై సమావేశాన్ని విజ యవంతం చేశారు. నూతనంగా రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన రాయల రమణయ్య, స్టేట్ స్టీరింగ్ కమిటీ  చైర్మన్ గుర్రం కుమారస్వామి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల లక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ పిట్ల వెంకట్ ఆంజనేయులు, ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రెసిడెంట్ దండుగుల అవినాష్, ఫతేనగర్ మహిళా ఉపాధ్యక్షురాలు వేముల యమున, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఉపతల శ్రీనివాసు ను జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ అభినందించారు. కాగా రాయల రమణయ్య తెలంగాణ స్టేట్ కన్వీనర్ గా నియమితులు కావడం పట్ల కామేపల్లి మండల వడ్డెర సంక్షేమ సంఘం శ్రేణులు, జాస్తిపల్లి గ్రామస్తులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ  మహాసభలను విజయవంతం చేయండి.



- మండల అధ్యక్ష కార్యదర్శులు కోల అప్పారావు, ఆంగోతు లాలు.

**కామేపల్లి ఆగస్టు 06 మీ వార్త ప్రతినిధి:** ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆహ్వాన సంఘం పోస్టల్ లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం   మండల అధ్యక్ష కార్యదర్శులు కోల అప్పారావు, ఆంగోతు లాలు పాల్గొని మాట్లాడారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగోవ జాతీయ మహాసభలు సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, మిగులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు.ఈనెల 8, 9 తేదీలలో మంచిర్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కోల దర్గయ్య, బొడ్డుపల్లి బిక్షం, గుండగాని జనార్ధన్, చిల్లా లక్ష్మయ్య, బత్తుల సీతారాములు, పరిష గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం.





- భద్రాచలంలో రూ 1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణాలకు భూమి పూజ : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి: భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాచలం సెప్టెంబర్ 06 మన మీ వార్త:** వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్  నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ - ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ "
నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.
గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ  హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరా ను ఆర్. డబ్ల్యూ. ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.
గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన  పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న  పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా  సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో  భద్రాచలం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు రమణ,కారం దుర్గారావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిహారతి నయనానందకరం.





- గోదావరి నది హారతిని కనులారా వీక్షించే భక్తులకు ఎన్నో పుణ్య ఫలాలు.

- భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్.

**భద్రాచలం సెప్టెంబర్ 6 మన మీ వార్త:** శ్రావణ బహుళ దశమి ఆదివారం అత్యంత పుణ్యప్రదమైనదని, ఈరోజు లోక కళ్యాణార్థం గోదావరి మాతకు సమర్పించే హారతులు సమస్త ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగజేస్తాయని భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ భక్తులకు తెలిపారు. ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జిల్లా కలెక్టర్ సంకల్పంతో ప్రతి ఆదివారం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొని శ్రీరామా అనుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందుతున్నారని అన్నారు.స్థానిక స్వచ్ఛంద సంస్థలు అధికారులు, గ్రామపంచాయతీ వారి సహకారంతో ప్రతి ఆదివారం గోదావరి హారతి నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా గణపతి పూజ చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి, గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి, అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, గోదావరి మాతకు హారతులు సమర్పించిన అనంతరం రామావజ్జల రవికుమార్ దంపతులు, పివీఎస్ ఎన్ రెడ్డి దంపతులు గోదావరి మాతకు ప్రసాదం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్ శర్మ, వీరభద్ర శర్మ, చంద్రశేఖర శర్మ, రామాచార్యులు, తే జాశర్మ, శివ, సత్యనారాయణ రెడ్డి, నరసింహా శర్మ అధిక సంఖ్యలో భక్తులు  పాల్గొన్నారు.

# సేవా రంగంలో 'మణిరత్నం'గా నీలి ప్రకాష్
# కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట మణిరత్న అవార్డుకు ఎంపిక.





**చర్ల సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రానికి చెందిన డా. లయన్ నీలి ప్రకాష్ సేవా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు మరో అరుదైన గౌరవం దక్కింది. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట ఏర్పాటు చేసిన మణిరత్న అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. నేతన్న టీవీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 6న హన్మకొండలోని ఎస్వీఎస్ క్యాంపస్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. చర్ల ప్రాంతంలో గత రెండు దశాబ్దాలుగా నీలి ప్రకాష్ అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్నారు. 2004లో పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం పేదలు, ఆదివాసీలు, విద్యార్థులు, మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తూ సేవలను విస్తరించారు. సింగసముద్రం గ్రామాన్ని దత్తత తీసుకుని రహదారులు, విద్య, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ప్రతి ఆదివారం చర్ల వారపు సంతకు వచ్చే ఆదివాసీల ఆకలి తీర్చేందుకు 176 వారాలుగా నిరంతర అన్నదానం నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే వారికి చెప్పులు, దుస్తులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాల విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు, నోటుపుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందించారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు దాతల సహకారంతో ఆర్థిక సహాయం, మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ, నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.
2026 నాటికి 1,035 సేవా కార్యక్రమాలు నిర్వహించి, సుమారు రూ.95 లక్షలు వెచ్చించి లక్షన్నర మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. నిరంతర సేవలను గుర్తించిన వివిధ సంస్థలు ఆయనను పలుమార్లు సత్కరించాయి. అందుకున్న పురస్కారాలు 2018 లయన్స్ క్లబ్ గవర్నర్ చేతుల మీదుగా సేవా దర్పణ్ అవార్డు 2019 ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రశంసలు అంతర్జాతీయ లయన్స్ జర్నల్‌లో చర్ల సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం పలు సంస్థలచే పౌర సన్మానాలు 2022 బహుజన సాహిత్య అకాడమీ, ఢిల్లీ నుంచి జాతీయ స్థాయి సేవా రత్న అవార్డు 2024 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సహాయ సేవక్ అవార్డు 2024 గుడ్ సమార్టిన్ థియోలాజికల్ సెమినరీ ఇంక్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ 2024 మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఇంక్ నుంచి జాతీయ ఉత్తమ సేవా నంది అవార్డు చర్ల ప్రాంతంలో పేదలు, ఆదివాసీలు, విద్యార్థులు, మహిళలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డా. లయన్ నీలి ప్రకాష్‌కు మణిరత్న అవార్డు లభించడం పట్ల స్థానికులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.